# 'బ్రాంది షాపులలో కాలంగడుపుతున్న టీచర్లు'

౧౬-౮-౮౨

(రంపచోడవరం, అగస్టు 15 (న్యూస్‌టుడే): గిరిజన ప్రాంతాలల్లో ఏకోపాధ్యాయ ఆశ్రమ పాఠశాలల్లో నియమించిన గిరిజన ఉపాధ్యాయులు విధులకు హాజరుకాకుండా బ్రాంది షాపులలో కాలం గడుపుతున్నారని శాసనసభ్యులు శ్రీ చిన్నం జోగారావు ఆదివారం జరిగిన ఐ.టి.డి.ఎ. పాలకవర్గ సమావేశంలో కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీరిపై అధికారుల అజమాయిషీ లేనందునే ఇలా జరుగుతోందని, విద్యా శాఖాధికారులు పాఠశాలలను తనిఖీ చేయడంలేదని గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు క్షీణిస్తున్నాయని ఆయన అన్నారు. తమ ఉపాధ్యాయుల ప్రవర్తనను ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చిన విద్యార్థులను టీచర్లు హింసిస్తున్నారని ఆయన అన్నారు.